క్లుప్తంగా

బాబా మందిరంలో వార్షిక వేడుక



సాయినాథుని భజన కార్యక్రమంలో భక్తులు

కొడవలూరు : మండలంలోని పద్మనాభసత్రంలో ఉన్న శిరిడీ సాయిబాబా మందిరంలో వార్షిక వేడుక మంగళవారం జరిగింది. మందిర వ్యవస్థాపకులు ఓడూరు వెంకటేశ్వర్లురెడ్డి, అనిత దంపతుల ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు, భజనలు, హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత డి.అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కలిసిమెలిసి జీవించాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్, సీఐ

ఇందుకూరుపేట : గ్రామస్తులందరూ కలిసిమెలిసి ప్రశాంతంగా జీవించాలని తహసీల్దార్ సుబ్బయ్య కోరారు. మండలంలోని టీవీకండ్రిగలో ఇటీవల రెండు వర్గాల మధ్య చోటుచేసుకున్న వివాదం నేపథ్యంలో కోవూరు సీఐ రామకృష్ణ, ఎస్సై సీహెచ్ వాసుతో కలిసి తహసీల్దార్ మంగళవారం గ్రామంలో పర్యటించారు. ఇరువర్గాలను ఒక్క దగ్గరకు చేర్చి మాట్లాడారు. గ్రామస్తులు కుటుంబసభ్యులు వలే జీవించాలని సూచించారు. సీఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో వివాదాలు ఉండకూడదని, సంతోషంగా ఉండాలని కోరారు. చట్టాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వసుంధర, వీఆర్వో వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పలకల పంపిణీ



మనుబోలు : మండలంలోని కొండూరుసత్రంలో ఉప సర్పంచ్ ఆవుల తులసీరామ్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా పలకలు అందజేసినట్లు తెలిపారు. సచివాలయ కన్వీనర్ ఆవుల జగదీష్, ఎస్ఎంసీ చైర్మన్ చెంచమ్మ, హెచ్ఎం రాజాకిశోర్ ఉన్నారు.

ఆంజనేయస్వామికి పూజలు

పొదలకూరు : పట్టణంలోని మారుతీనగర్‌లో ఉన్న వీర అభయాంజనేయస్వామికి మంగళవారం అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఉదయం ఆకుపూజ, అభిషేకాలు, పూజలు, సాయంత్రం పల్లకిసేవ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సామాజిక న్యాయం సీఎం జగన్‌తోనే సాధ్యం

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



మంత్రి కాకాణిని సన్మానించిన అభిమానులు, నాయకులు

పొదలకూరు : సామాజిక న్యాయం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, వివిధ సామాజిక వర్గాలకు చెందిన ఐదుగురిని ఉప ముఖ్యమంత్రులుగా నియమించిన ఘనత ఆయనకే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. పొదలకూరు పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే భవన్ వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతిని మంత్రి కాకాణి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాకాణి మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన అభిమానులు కేక్ కట్ చేసి సన్మానించారు. పూలే జీవితకాలం అణగారిన వర్గాల కోసం పోరాటం చేసినట్లు గుర్తుచేశారు. పట్టణంలో వరుసగా పూలే, అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, షాదీమంజిల్ భవనాలను ఏర్పాటు చేస్తామన్నారు. పొదలకూరు మండల బీసీ సంక్షేమ సంఘం వారు పేదలకు సహాయ, సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వూకోటి లక్ష్మీనారాయణ, బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.మస్తాన్‌రావు, నేతలు కోనం చినబ్రహ్మయ్య, పి.శంకర్, కె.వెంకటేశ్వర్లు, ఎం.శేఖర్‌బాబు, ఎస్.భాస్కరరావు, ఎం.శివప్రసాద్, ఆర్.దశరధరామయ్యగౌడ్, వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి, బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, వాకాటి శ్రీనివాసులురెడ్డి, ఎం.సతీష్‌రెడ్డి, లక్ష్మీకల్యాణి, అంజాద్, భారతమ్మ, ఆర్యవైశ్య నేతలు వెంకటసుబ్బయ్య, భగవాన్, సుందర్రాజా పాల్గొన్నారు.

సకాలంలో విద్యాకానుక కిట్లు

- ఆర్జేడీ సుబ్బారావు



కోవూరు బాలికోన్నత పాఠశాలలో జేవీకే స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న ఆర్జేడీ సుబ్బారావు

కోవూరు : విద్యార్థులకు సకాలంలో జగనన్న విద్యాకానుక చేరేలా చర్యలు చేపట్టినట్లు విద్యాశాఖ ఆర్జేడీ వీఎస్ సుబ్బారావు తెలిపారు. కోవూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల గదులను ఆయన మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న విద్యాకానుకలను సకాలంలో అందించేందుకు మండల పాయింట్లను ఎంపిక చేశామన్నారు. ప్రతి విద్యార్థికి పాఠశాల ప్రారంభం రోజునే కిట్లు అందించేలా అధికారులు బాధ్యత వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ రెహమాన్, పీడీ దేవిక ఉన్నారు.

గుడ్ కండీషన్ గదుల్లోనే విద్యాకానుకలు

కొడవలూరు : గుడ్ కండీషన్‌తో ఉన్న గదుల్లోనే జగనన్న విద్యాకానుకలు భద్రపరిచి పాఠశాలలకు తరలిస్తామని ఆర్జేడీ సుబ్బారావు తెలిపారు. కొడవలూరు జెడ్పీహెచ్ఎస్‌ను మంగళవారం ఆయన పరిశీలించి నాలుగు గదులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 80 పాఠశాలల విద్యార్థులకు సంబంధించిన విద్యాకానుకల కిట్‌లను ఇక్కడ భద్రపరుస్తున్నట్లు తెలిపారు. సీసీ మహబూబ్‌బాషా, ఎంఈఓ జి.వసంతకుమారి, హెచ్ఎం ఇందిరాదేవి, సీఆర్పీలు జె.పెంచలరావు, ఎం.దయాకర్ ఉన్నారు.

వచ్చే విద్యాసంవత్సరానికి కిట్లు సిద్ధం

ముత్తుకూరు : వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం కాగానే విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆర్జేడీ సుబ్బారావు అన్నారు. ముత్తుకూరు జెడ్పీ హైస్కూల్‌ను ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడారు. ప్రతి మండల కేంద్రంలో విద్యాకానుక కిట్లు భద్రపరిచేందుకు అనువైన గదులను పరిశీలిస్తున్నామన్నారు. విద్యాకానుక నాణ్యతను పరిశీలించేందుకు కమిటీలు కూడా ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో ఎంఈఓ చైర్మన్‌గా, హెచ్ఎం కన్వీనర్‌గా ఉంటారని తెలిపారు. ఎంఈఓ మధుసూదన, హెచ్ఎం చెంచురామయ్య పాల్గొన్నారు.

జగనన్న పాలనకే ప్రజల మద్దతు



కొడవలూరు : గుండాలమ్మపాలెంలో కరపత్రాలు అందిస్తున్న పార్టీ నేతలు



ముత్తుకూరు : పంటపాలెంలో..



కోవూరు : నేతాజీనగర్‌లో..



బుచ్చిరెడ్డిపాలెం: 20వ వార్డులో..



పొదలకూరు : మొగళ్లూరులో..

- ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్తు'

కొడవలూరు : రాష్ట్రంలో జగనన్న పాలనకే ప్రజలు మద్దతు తెలుపుతున్నారని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు అన్నారు. మండలంలోని నార్తురాజుపాలెంలో మంగళవారం జరిగిన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లినా జగనన్న ద్వారా మేలు చేకూరిందని ప్రజలు సంతోషంగా చెబుతున్నారన్నారు. జగనన్న స్టిక్కర్లను ఇంటి వద్ద అంటించుకునేందుకు ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గాలి జ్యోతి, సర్పంచ్ బి.సుప్రియ, సచివాలయాల కన్వీనర్ కొండా శ్రీనివాసులురెడ్డి, పార్టీ నేత గాలి సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకే అధికారం

ముత్తుకూరు : రాష్ట్రంలో చారిత్రాత్మక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి వస్తుందని వైఎస్సార్‌సీపీ నేత మారు సుధాకర్‌రెడ్డి అన్నారు. పంటపాళెం సచివాలయ పరిధిలో మూడో రోజు జరిగిన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రసంగించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించాలని, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి మేలు చేశాయన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్‌లు నంగాచెంగారెడ్డి, తుంగా శ్రావణి, ఆలపాక ఆంజనేయులు, ఇస్మాయిల్, రావి రవీంద్రబాబు, గృహసారథులు పాల్గొన్నారు.

- గుండాలమ్మపాళెంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న పాలనతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

విజయవంతంగా..

కోవూరు : 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని పడుగుపాడు నేతాజీనగర్‌లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అనంతరం ప్రజాభిప్రాయాలను సేకరించిన బుక్‌లెట్లను కోవూరు సచివాలయం-1లో సచివాలయ కన్వీనర్ కన్నం రాకేష్‌రెడ్డి, డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డిలకు అందజేశారు. మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, సర్పంచ్ విజయ, వైఎస్సార్సీపీ నేతలు అనూప్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, శ్రీధర్, బాబురావు ఉన్నారు.

మంచి ఆదరణ

బుచ్చిరెడ్డిపాళెం : 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి అన్ని గ్రామాల్లో మంచి ఆదరణ లభిస్తోంది. ఇందులో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, గృహసారథులు, వలంటీర్లు, చైర్‌పర్సన్, కౌన్సిలర్లు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ.. గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలను వివరించారు.

పేదల గుండెల్లో సీఎం జగన్

పొదలకూరు : సీఎం వైఎస్ జగన్ పేదల గుండెల్లో ఉన్నారని వైఎస్సార్‌సీపీ నేత యాతం పెంచలరెడ్డి అన్నారు. మండలంలోని మొగళ్లూరులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్నారు. ఏ ఇంటికి వెళ్లినా ప్రజల నుంచి అపూర్వ స్పందన ఉందన్నారు. గృహసారథి వై.పెంచలరెడ్డి ఉన్నారు.

ఆదర్శప్రాయులు జ్యోతిరావు పూలే



కోవూరు : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



ఇందుకూరుపేట : కస్తూర్బా గాంధీ చిత్రపటానికి నివాళి

కోవూరు : మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శప్రాయులు అని డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి అన్నారు. పూలే జయంతి సందర్భంగా కోవూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలే అడుగుజాడల్లో పయనించాలన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

గాంధీ ఆశ్రమంలో..

ఇందుకూరుపేట : మండలంలోని పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో జ్యోతిరావు పూలే, గాంధీ సతీమణి కస్తూర్బా గాంధీ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ కోర్ కమిటీ సభ్యులు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత ఆశ్రమంలోని గాంధీజీ, స్థలదాత పొణకా కనకమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఉపాధ్యాయిని రేవతి, సర్పంచ్ సుధాకర్ పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా..



ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రసన్నతో ఆలయ చైర్మన్

బుచ్చిరెడ్డిపాళెం : మండలంలోని జొన్నవాడ కామాక్షితాయి అమ్మవారి ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు మంగళవారం రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని నెల్లూరులోని ఎంపీ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 నుంచి మే 3వ తేదీ వరకు మహా కుంభాభిషేకం జరుగుతుందని, పలువురు ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. ఇందులో భాగంగా ఎంపీ వేమిరెడ్డితో పాటు ఎమ్మెల్యే ప్రసన్నను ఆహ్వానించినట్లు తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

మనుబోలు : మండల పరిధిలోని కండలేరు ఒడ్డున వెలసిన కామాక్షితాయి సమేత సంగమేశ్వర బ్రహ్మోత్సవాలకు అర్చకులు అంకురార్పణ చేశారు. మనుబోలు శివాలయం నుంచి సోమవారం రాత్రి త్రిసూలేశ్వరుడు(పెళ్లిపెద్ద)ను భక్తులు భుజాలపై మోసుకుని సంగమేశ్వరాలయానికి తీసుకెళ్లి ధ్వజారోహణం నిర్వహించారు. అర్చకులు ఫణీంద్రశర్మ, సాయిశర్మ ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పంటకోత ప్రయోగాల పరిశీలన

బుచ్చిరెడ్డిపాళెం : మండలంలోని చెల్లాయపాళెంలో మంగళవారం నిర్వహించిన పంటకోత ప్రయోగాలను తహసీల్దార్ సుధీర్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ఈ-కేవైసీ, ఈ-క్రాప్ చేయించుకోవాలని సూచించారు. సర్పంచ్ రజనీకాంత్, ఏఓ సురేంద్రరెడ్డి, డీటీ విజయ్, వ్యవసాయ విస్తరణాధికారి కల్యాణి పాల్గొన్నారు.

ఉపాధి కల్పనకు చర్యలు చేపట్టండి

బుచ్చిరెడ్డిపాళెం : ఉపాధి హామీ పథకం కింద అర్హులైన వారికి పనులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ నరసింహారావు సిబ్బందిని ఆదేశించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి పనులపై ఫీల్డ్ అసిస్టెంట్లతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్‌కు సంబంధించి ఖచ్చితంగా 90 రోజుల పనిదినాలను కల్పించాలని కోరారు. ముందుగా క్షేత్రస్థాయిలో పనులను గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు సూరజ్‌షారుఖ్, రమణయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వాడవాడలా సంబరాలు



ముత్తుకూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



వెంకటాచలం : కేక్ కట్ చేస్తున్న వెంకటశేషయ్య

ముత్తుకూరు : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం మండలాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు సంబరాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ముత్తుకూరు మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నడవడి ముత్యంగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పించారు. ఎంపీపీ గండవరం సుగుణ, సర్పంచ్ బూదూరు లక్ష్మి, నాయకులు కె.లక్ష్మణరెడ్డి, నెల్లూరు శివప్రసాద్, పోలిరెడ్డి చిన్నపరెడ్డి, ఆలపాక శ్రీనివాసులు, టి.రాజ పాల్గొన్నారు.

తాళ్లపూడిలో మెట్టా పుట్టినరోజు

వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు తాళ్లపూడిలో ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేశారు.

- తోటపల్లిగూడూరు : మండలంలోని నరుకూరు సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు, పార్టీ నేతలు ఎ.మధు, వి.శ్రీనివాసులుగౌడ్, పరంధామయ్య, ఉడా కిశోర్, నరేంద్ర, మల్లి, నవీన్ పాల్గొన్నారు.

పూజలు, ప్రార్థనలు

వెంకటాచలం : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి కావడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కసుమూరు మస్తాన్‌వలీ దర్గాలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మండల వెంకటశేషయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం దర్గా ఆవరణలో కేక్ కట్‌చేశారు. అలాగే గొలగమూడిలోని వెంకయ్యస్వామి ఆశ్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కోడూరు ప్రదీప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి మంత్రి కాకాణికి భగవంతుని ఆశీస్సులు ఉండాలని పూజలు చేశారు.



గొలగమూడి వెంకయ్యస్వామికి పూజలు చేస్తున్న నేతలు



తోటపల్లిగూడూరు : నరుకూరు సెంటర్‌లో..



ఏపీఎస్పీ మూడో బెటాలియన్ కమాండెంట్‌గా బదిలీపై వెళ్తున్న విజయారావును నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. -కోవూరు

వసతి గృహాల్లో వందశాతం ఉత్తీర్ణత

మనుబోలు : వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధిస్తారని ఏఎస్‌డబ్ల్యూఓ నరసింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మనుబోలు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతి గృహాన్ని మంగళవారం ఆయన పరిశీలించి పదో తరగతి విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా గతంలోనే ప్రత్యేకంగా ట్యూటర్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మేట్రిన్ మహేశ్వరి, వార్డెన్ సుధాకర్ ఉన్నారు.